




సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-నెల్లూరు :రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఆమంచర్ల గ్రామం జంక్షన్ వద్ద రూ. 35 లక్షల వ్యయంతో సి.సి. రోడ్డు పనులకు టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. సోమవారం నిర్వహించిన సిసి రోడ్డు శంఖుస్థాపన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు.గతంలో వైసిపి ప్రభుత్వంలో పంచాయితీలకు సకాలంలో నిధులు కేటాయించకుండా గ్రామాల అభివృద్ధిని నిర్వీర్యం చేశార న్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సిఎం చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారన్నారు. సర్పంచ్ కుందుకూరు రవణమ్మ, ఉపసర్పంచ్ మలినేని వేణు నాయుడు, జి.వెంకటేశ్వర్లు నాయుడుఎంపీటీసీ సాదినేని హనుమాయమ్మ, జడ్పీటీసీ కో ఆప్షన్ మెంబర్ షేక్ అల్లాబక్షు, అమంచర్ల నీటిసంగం చైర్మన్ నెట్టెం చిరంజీవి నాయుడు, టిడిపి నాయకులు సాదినేని వెంకటేశ్వర్లు ఉన్నారు.



అమిత్ షా అనుచిత వ్యాఖ్యలపై

వామపక్షాలు ఆగ్రహం

అంబేద్కర్‌ను అవమానపరిచిన హోంమంత్రిని తొలగించాలి - జిల్లా వ్యాపితంగా నిరసనలు

భారత రాజ్యాంగ పిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ వామపక్ష పార్టీలు చేపట్టిన సోమవారం నిరసన చేపట్టాయి. 75 ఏళ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలో రాజ్యాంగ నిర్మాతను అవమానపరిచేలా మాట్లాడిన అమిత్ షా ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశాయి. ఈ విషయంలో ప్రధాని మోడీ మౌనం వీడి అమిత్ షా చేత రాజీనామా చేయించాలని డిమాండ్ చేశాయి.



నెల్లూరులో నిరసన వ్యక్తం చేస్తున్న వామపక్షాలు

ప్రజాశక్తి-నెల్లూరు :భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను అవమానించే విధంగా మాట్లాడిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రజలకు వెంటనే క్షమాపణలు చెప్పాలని, ఈ విషయంలో నరేంద్ర మోడి జోక్యం చేసుకొని అమిత్‌షా చేత తన పదవికి రాజీనామా చేయించాలని వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కేంద్ర హోం మంత్రి అమిత్ షా అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ వామపక్ష పార్టీలు సంయుక్తంగా నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్ నుండి ట్రంక్ రోడ్డు మీదుగా వి ఆర్ సి వద్దనున్న అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ జిల్లా కార్యదర్శి సిఎస్ సాగర్ మాట్లాడారు. పార్లమెంట్ లో దేశ రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్‌ను ఉద్దేశించి అహంకారపూరిత, అవమానకరంగా అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు తీవ్రమైనవన్నారు. 75 ఏళ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలో రాజ్యాంగ నిర్మాతను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. ఈ విషయంలో అమిత్ షాపై చర్యలు తీసుకోవాల్సిందేని డిమాండ్ చేశారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, కే అజయ్ కుమార్, ఎం పుల్లయ్య, సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నాయకులు జి నాగేశ్వరరావు, షేక్ మస్తాన్ బి, ఆర్ శ్రీనివాసులు, పి సూర్య నారాయణ, రాంబాబు, విజిలి, ఆలూరు తిరుపాలు, షేక్ సిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



గుడ్లూరులో..

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : అంబేద్కర్‌పై హోం మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమని తక్షణమే ఆయన భారత జాతికి క్షమాపణలు చెప్పాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. వలేటివారిపాలెం మండల కేంద్రం లో పంచాయితీ ఆఫీస్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జివిబి కుమార్ మాట్లాడారు. అంబేద్కర్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి తప్పించాలన్నారు. సిపిఎం మండల నాయకులు దువ్వూరి. జాన్, దార్ల. మాదవరావు, కెవిపిఎస్ నాయకులు నెలకుర్తి. వెంకటేశ్వర్లు, పర్రె. శివ, జే. వేణు, నాగరాజు, దార్ల. కిషోర్, సాదు. నరసింహం, పేరయ్య ఉన్నారు.



వలేటివారిపాలెంలో..

ప్రజాశక్తి -గుడ్లూరు : అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో సోమవారం నిరసన ర్యాలీ జరిగింది. గుడ్లూరు రెవన్యూ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం జరిగిన సభలో సిపిఎం గుడ్లూరు ఏరియా కమిటీ కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, దళిత ప్రజాసంఘాల నాయకులు గంగోలు మాల్యాద్రి రమేష్ మాట్లాడారు రాజ్యాంగ పిత అంబేద్కర్‌ను అవమానపరిచిన అమిత్‌షాపై చర్యలు తీసుకోవాల్సిందేనని డిమాండ్ చేశారు. సిపిఎం సీనియర్ నాయకులు మద్దిశెట్టి జాల్లయ్య డ్రామా కష్ణయ్య కొమరగిరి అంజయ్య బీరకాయల వెంకటేశ్వర్లు పొట్లూరు రామచంద్రయ్య ఏడుకొండలు పూసల పొలయ్య సిపిఎం కార్యదర్శి జి మల్లికార్జున దళిత ప్రజాసంఘాల నాయకులు చల్ల తోటి ఎల్లయ్య ఉన్నారు.



కందుకూరులో..

ప్రజాశక్తి-కందుకూరు : అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ సోమవారం కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసన జరిగింది. సిపిఎం సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య, సిపిఐ నియోజవర్గ కార్యదర్శి సురేష్ బాబు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు మోహన్ రావు మాట్లాడారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ద్వారా హోం మంత్రి పదవి పొందిన వ్యక్తి నిండు సభలో అంబేద్కర్‌ను అవమానించే విధంగా వ్యాఖ్యలు చేయడం భారత జాతిని అవమా నించినట్లేనన్నారు. అమిత్ ప్రజలకు క్షమాపణలు చెప్పాలన్నారు. సిపిఎం నాయకులు గౌస్ బాషా, సిపిఐ నాయకులు ఆనందమోహన్, నత్త రామారావు, దుర్గాప్రసాద్, బాల బ్రహ్మాచారి, ఉప్పుటూరి మాధవరావు, కోటేశ్వర రావు, నరసయ్య, నాంచార్లు, సిపిఎం నాయకులు డి రామ్మూర్తి, సాధు పవన్, వెంకటేశ్వర్లు మాలకొండ రాయుడు ఉన్నారు.

ప్రజా ఉద్యమాలు జోరు.. ప్రభుత్వాలు బేజారు..!

రాజకీయాలంటే ఆర్భాటం..ఓట్లు..సీట్లు.. ఎక్కడ అధికారం ఉంటే అక్కడకు ఫిరాయింపులు... వీటికి దూరంగా ప్రజా సమస్యలే అజెండా నిరంతరం పోరాటాలు సాగుతున్నాయి.. ఎపి జెన్కో ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా, పోర్టు కంటైనర్ టెర్మినల్ తొలగింపునకు నిరసనగా, మున్సిపాలిటీ, ఆశాలు, అంగన్‌వాడీల సమస్యలు, ఇసుక విధానం, మద్యం విధానం, ఒక్కటేమిటి ఈ ఏడాదంతా అనేక ప్రజా ఉద్యమాలు సాగాయి. టిడిపి, వైసిపిలు అధికారంలో ఉంటే ఒకమాట, ప్రతిపక్షంలో ఉంటే మరో మాట అన్నట్లు నడుస్తున్నాయి. రాజకీయ అజెండా కాకుండా, ప్రజా సమస్యలే అజెండాగా సాగుతోన్న సిపిఎం ఈ కాలంలో అనేక పోరాటాలకు నాందిపలికింది. కొనసాగించింది. విజయాలు సాధించింది..

కార్మికులు, కర్షకులే ప్రధాన అజెండా



కార్మికుల వంటా -వార్పు దృశ్యం (ఫైల్)

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రజా ఉద్యమాలు ఈ ఏడాది ఉధృతంగా సాగాయి. ఎపి జెన్కో ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఏడాది పాటు సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించారు. అది ఈ ఏడాది కూడా కొనసాగింది. ప్రస్తుతం ప్రభుత్వం ఈ విధానాలను వెనక్కి తీసుకోవాల్సి వచ్చింది. కృష్ణపట్నం పోర్టు సాధన కోసం సిపిఎం పోరాటం సాగించింది.పోర్టు వచ్చింది. అనేక పరిశ్రమలు వచ్చాయి. ఇటీవల కంటైనర్ టెర్మినల్‌ను తరలించారు. దీనికి వ్యతిరేకంగా సిపిఎం ఇతర పార్టీలతో కలిసి పెద్ద ఎత్తున పోరాటం సాగింది. కార్మికులు తొలగింపునకు వ్యతిరేకంగా ఆందోళనలు చేశారు. మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన కోర్కెల కోసం అనేక సార్లు ఆందోళన బాట పట్టారు. సమ్మె నిర్వహించారు. ఇప్పటికీ ఆందోళన చేస్తున్నారు. అప్పుడు వైసిపి ఇప్పుడు , టిడిపి రెండు ప్రభుత్వాలు మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ముందుకు రావడం లేదు. అంగన్‌వాడీలు ఈ కాలంలో ఉధృతమైన పోరాటం సాగించారు. కలెక్టరేట్ వద్ద ధర్నాలు, వంటా వార్పు, పీడీ కార్యాలయం ముట్టడి చేశారు. కార్మిక సంఘం పిలుపు ఇవ్వడంతో వందలాది మంది ఆంగన్‌వాడీ కార్మికులు కదిలారు. కదులుతున్నారు. ఆశా వర్కర్లు, ఈ ఏడాదంతా ఆందోళన బాట పట్టారు. జిల్లా సమాగ్రాభివృద్ధి కోసం సిపిఎం పాదయాత్రలు నిర్వహించారు. జిల్లాలోని నాలుగు కేంద్రాల నుంచి 15 రోజులపాటు పాదయాత్ర చేసి, నర్తకి సెంటర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించారు. పరిశ్రమల ఏర్పాటు, వ్యవసాయం రంగం, ప్రాజెక్టు నిర్మాణం వంటి కీలకమైన రంగాల్లో దృష్టిపెట్టాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ప్రజా రక్షణ భేరి పేరుతో జాతా నిర్వహించారు. వెంకటాచలం, ముత్తుకూరు, నెల్లూరు, కోవూరు, రాజుపాళెం, కావలి, కందుకూరు పట్టణాల్లో బహిరంగ సభలు నిర్వహించారు.ఆ పార్టీ నాయకులు పి. మధు హాజరయ్యారు. విజయవాడలో జరిగిన భారీ బహిరంగ సభకు నెల్లూరు నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు, సిపిఎం నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఇంటింటికి సిపిఎం పేరుతో జిల్లా వ్యాపితంగా ఆపార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు.సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పాల్గొన్నారు. ట్రూఅప్ ఛార్జీల పేరుతో కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున విద్యుత్ ఛార్జీలు పెంచింది. విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ఆందోళన నిర్వహించారు. ఇసుక విధానంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. దీనిని సరిచేయాలని కోరుతూ సిపిఎం ఆందోళన నిర్వహించింది. మద్యం పాలసీ పేరుతో జాతీయ రహదారులు, జనావాసాల మధ్య షాపులు ఏర్పాటు చేశారు. దీనికి వ్యతిరేకంగా పోరాటం సాగింది. ఇటీవల వైసిపి ట్రూ అప్ ఛార్జీలు తగ్గించాలని ఆందోళన నిర్వహించింది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ముందుడి ఈ ఏడాదంతా పోరాటం సాగించింది.

2024 ఉద్యమాల రివ్యూ

పారిశుధ్య పనులు పర్యవేక్షణ

ప్రజాశక్తి-నెల్లూరు : నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక ముత్తుకూరు రోడ్డు, మినీ బైపాస్ రోడ్డు, ఆత్మకూరు బస్టాండు, రైల్వే స్టేషన్ రోడ్డు, రైల్వే అండర్ బ్రిడ్జి, బట్వాడి పాలెం తదితర ప్రాంతాలలో సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ డివిజన్ల పరిధిలో పారిశుద్ధ కార్మికుల హాజరు తనిఖీ చేశారు. చిల్డ్రన్స్ పార్కు, పాత మున్సిపల్ కార్యాలయం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ప్రాంతాలలోడ్రైన్ కాలువల పూడికతీత, దోమల నివారణకు మందు పిచికారి అంశాలను డాక్టర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.



ఈవిఎం గోడౌన్‌లో కలెక్టర్ తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు : ఈవిఎంల గోడౌన్ల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచాలని కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. త్రైమాసిక తనిఖీల్లో భాగంగా సోమవారం స్థానిక ఆర్‌డిఓ కార్యాలయ ప్రాంగణంలోని ఈవిఎంల గోడౌన్లను రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ గోడౌన్ల లోని ఈవీఎంలు, వివి ప్యాట్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. ఆయన వెంట ఆర్‌డిఓ అనూష, తాసిల్దార్ షఫీ మాలిక్ , డీటీ అశోక్ వర్ధన్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఉన్నారు.

కులగణన చేపట్టాలి : ఎంఆర్‌పిఎస్

ప్రజాశక్తి-నెల్లూరు :ఎస్‌సి రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమీషన్ ను నియమించిందని, కమిషన్ ఆదేశాల మేరకు 31 వ తేది వరకు రాష్ట్ర వ్యాప్తంగా కులగణన జరపాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ కె కార్తిక్‌కు ఎంఆర్‌పిఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఎంఎస్పీ రూరల్ నియోజకవర్గ ఇన్చార్జీ సిద్ధవరపు పెంచలయ్య మాదిగ,దర్శిగుంట వాసు మాదిగ,కర్రా మల్లికార్జున మాదిగ,ఇండ్లమురళి మాదిగ,కొమిరిక వెంకటేశ్వర్లు మాదిగ, కొమిరిక కుమార్ మాదిగలు తదితరులు పోల్గొన్నారు

దాడిచేసినవారిని శిక్షించాలి

ప్రజాశక్తి-కందుకూరు

లింగసముద్రం మండలం యాదవుల పై జరిగిన దాడిని జెసిఎ వ్యవస్థాపక అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు, జిల్లా యాదవ జెఎసి అధ్యక్షుడు చిరుమామిళ్ల గోపికష్ణ యాదవ్, కందుకూరు యాదవ నాయకులు అమ్మనబోయిన మాధవ, నాగేశ్వరరావు తదితరులు ఖండించారు. ఈమేరకు వారు కందుకూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారిని సోమవారం కలిసి పరామర్శించి దాడిని ఖండించారు.

వికలాంగులకు మంచాలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు

శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఇన్నమూరి కన్యకా చైతన్య సహకారంతో స్థానిక స్వర్ణ స్వయంకషి మానసిక వికలాంగుల పాఠశాలలో ఉన్న వారికి ఐదు మంచాలు అందజేశారు. ఉదయం అల్పాహారం,మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. ఆ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు మాట్లాడారు.

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-కందుకూరు :ప్రభుత్వ ఐ.టి.ఐ, రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో స్కిల్ హబ్ పథకం ద్వారా కందుకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న నిరుద్యోగ యువతకు వివిధ కోర్సులలో మూడు నెలల పాటు ఉచిత శిక్షణ జనవరి నుంచి ప్రారంభించనున్నట్లు పిన్సిపాల్ ఎం.వి.నాగేశ్వరరావు తెలిపారు. పూర్తి వివరాలకు 8185955585 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

'పోలీసులపై కేసు నమోదు చేయాలి'

ప్రజాశక్తి-కందుకూరు : అనంతపురం జిల్లా కోర్టు సీనియర్ న్యాయవాది వివి శేషాద్రిపై వేధింపులకు పాల్పడి ఆయన మృతికి కారణమైన మూడో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ తో పాటు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కందుకూరు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వివి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి పి సంపత్ కుమార్ డిమాండ్ చేశారు. అనంతపురం మూడో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సివిల్ విషయాల్లో జోక్యం చేసుకోవడంతో సీనియర్ న్యాయవాది పివి శేషాద్రి సిఐకి లాయర్ నోటీస్ ఇచ్చారన్నారు. దాంతో ఆగ్రహించిన సిఐ న్యాయవాది శేషాద్రిని పోలీస్ స్టేషన్ పిలిపించి దుర్భాషలాడి నిర్బంధించారన్నారు. దీంతోన్యాయవాది శేషాద్రి పోలీస్టేషన్‌లోనే కుప్పు కూలిపోయారన్నారు. . శేషాద్రి మరణానికి కారకులైన సిఐ, తోటి సిబ్బందిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జేసీతో పాటు డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, జిల్లా పరిషత్ సీఈవో విద్యారమ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, డ్వామా పీడీ గంగాభవాని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.



జాయింట్ కలెక్టర్‌కు అర్జీలు అందజేస్తున్న దృశ్యం

గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి

నగరంలోని 1, 12వ డివిజన్‌లలో గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని గిరిజన సంక్షేమ సంఘంనేత లక్షణ్ ఆధ్వర్యంలో జేసీకి వినతిపత్రం అందించారు. గిరిజనులు నూతన ఇళ్లకు, ఇంటి స్థలాలకు దరఖాస్తు చేసుకోవాలంటే ఆయా సచివాలయాల్లో తిరస్కరిస్తున్నారని, వెంటనే సమస్య పరిష్కరించాలని జేసీని కోరారు.

సిమెంటు రోడ్లు వేయాలి

రూరల్ మండలం కొండ్లపూడి పంచాయతీలో నిరుపేదలకు 600మందికి ఇంటి నివేశస్థలం పట్టాలు ఇవ్వగా, చాలామంది ఇళ్లు నిర్మించుకొని వున్నారని, వీరికి రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సిమెంటు రోడ్లు ఏర్పాటు చేయాలని స్థానికులు వినతిపత్రం అందించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 227 అర్జీలను వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజా కుమారి, జిల్లావ్యవసాయ అధికారి సత్యవాణి, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, డిటిసి చందర్, ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసులు, గహనిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణుగోపాల్, సమగ్ర శిక్ష ఏపీసి వెంకటసుబ్బయ్య, డిఇఓ బాలాజీ రావు, డిడి సోషల్ వెల్ఫేర్ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి -సైదాపురం : సైదాపురంలో మండల స్థాయి సైన్స్‌ఫెయిర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో సోమవారం ఎంపిడిఓ ప్రారంభించారు. 9 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులు తయారు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన మోడల్స్‌ను ప్రదర్శించారు. ప్రథమ స్థానంలో నిలిచిన మోడల్స్‌ను జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు పంపించనున్నట్లు ఎంఈ ఓ దయాకర్ తెలిపారు.

గుడ్లూరు : ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన సైన్సు ఫెయిర్‌లో ప్రతిభ కనబరిచిన 'పది" విద్యార్థులకు ఎంఇఒ గోవర్ధన బహుమతులు అందజేశారు కేజీబీవీ పాఠశాల పదో తరగతి విద్యార్థిని బి సాహిత్య గుడ్లూరు ఉన్నత పాఠశాలలో చదివిన 10వ తరగతి విద్యార్థి జీ శ్రీకాంత్ జి ఆర్ష కుమార్ బహుమతులు అందజేశారు. గుడ్లూరు హైస్కూల్ సైన్స్ ఉపాధ్యాయులు కె వెంకటేశ్వర్లు అందజేసిన బహుమతులు బి మురళి మూడు విభాగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్ని అభినందించారు.



గుడ్లూరులో విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

రవాణా రంగ కార్మికులు తరలిరావాలి : సిఐటియు

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో 2025 సంవత్సరం ఫిబ్రవరి 1,2, 3 తేదీల్లో రాష్ట్ర 25వ మహాసభలు జరగనున్న నేపథ్యంలో వాటిని జయప్రదం చేయడానికి ట్రాన్స్‌పోర్టు రంగ కార్మికులు కదిలి రావాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మారుబోయిన రాజా అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్, ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కే సురేష్ పాల్గొని మాట్లాడారు.

21న సెమినార్

2025 జనవరి 21వ తేదీన ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌ఫోర్టు వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రవాణా రంగంలో వస్తున్న మార్పులు -ప్రభుత్వ విధానాలపై సెమినార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య ,ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ముజ్ ఫర్ అహ్మద్ హాజరు కానున్నట్లు తెలిపారు. ఆటో మినీ లారీ టాక్సీ ఆర్టీసీ కార్మికులు నాయకులు పి మురళి, రవీంద్ర ప్రతాప్, కిష్టయ్య శ్రీనివాసులు , కార్మికులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

2013 భూసేకరణ చట్టం అమలు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-కందుకూరు :రామాయపట్నం పోర్టు పరిధిలో అనుబంధ పరిశ్రమల కోసం జరిగే భూసేకరణలో భూములను వర్గీకరణ చేసి 2013 భూసేకరణ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజకి సోమవారం గ్రీవెన్సులో సిపిఎం గుడ్లూరు ఏరియా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, సిపిఎం సీనియర్ నాయకులు, నూతలపాటి వెంకటేశ్వర్లు వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై చర్చించారు. వారు మాట్లాడుతూ గ్రామ సభలో ఏకగ్రీవ తీర్మానాన్ని ధిక్కరిస్తూ ఏకపక్షంగా ధర నిర్ణయించడం సరికా దన్నారు.. శ్రీ పూజ సాను కూలంగా స్పందించి ఉన్నతాధికారులకు సమస్యను వివరిస్తానని తెలిపారు.



సబ్‌కలెక్టర్‌కు అర్జీ ఇస్తున్న నాయకులు


ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని, అధికారులు జోక్యం చేసుకోని ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం చూపాలని కమిషనర్ ఎం.సూర్యతేజకు జనసేన నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ వినతిపత్రం అందజేశారు. జనసేన నాయకులు గురుకుల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నూనె మల్లికార్జున యాదవ్, గునుకుల కిషోర్, కష్ణారెడ్డి, గుర్రం కిషోర్, పవన్ యాదవ్, మహేష్, జనసేన నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

కృష్ణారెడ్డికి సతీవియోగం

ప్రజాశక్తి - లింగసముద్రం

లింగసముద్రం మండలం జెసిఎస్ కన్వీనర్ వరికూటి కృష్ణారెడ్డి సతీమణి వరమ్మ(50) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. సోమవారం సాయంత్రం ఆమె రాళ్లపాడు గ్రామంలోని స్వగృహంలో మృతిచెందారు. ఆమె మృతికి మండల వైసిపి కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి పెంట్రాల సర్పంచ్ బాబురావు, పలువురు వైసిపి నాయకులు సంతాపం తెలిపారు. కృష్ణారెడ్డికి పలువురు ఫోన్ చేసి పరామర్శించారు.



వరమ్మ (ఫైల్)

పెరిగిన సైబర్ నేరాలు

ప్రజాశక్తి-నెల్లూరు :గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది సైబర్ నేరగాళ్ల చేతిలో ప్రజలు మోసపోయి రూ.15,02,26,000లు నగదు పోగొట్టుకున్నారు. ఇంత మొతం నగదు పోయినప్పటికే పోలీసు స్టేషన్లలో 15 కేసులు మాత్రమే ఎఫ్ఐఆర్ నమోదు అయింది.ఆధునిక ,సాంకేతిక పరిజ్ఞాన్ని వినియోగించుకోని పోలీసులు నేరాలను అదుపు చేస్తుంటే, మరోవైపు అదే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోని సుదూర ప్రాంతాల నుంచి అమాయక ప్రజలను నమ్మించి వారి బ్యాంకు ఖాతాల్లోని నగదును క్షణంలో మాయం చేస్తున్నారు. పోలీసు రికార్డుల ప్రకారం 2023తో పోల్చుకుంటే 2024లో డెకాయిటీ కేసులు 71 శాతం నమోదు అయ్యాయి. మర్డర్ కేసులు 66 శాతం నమోదు కాగా చీటింగ్ కేసులు 30.5 శాతం నమోదు అయ్యాయి. రేప్ కేసులు 25 శాతం నమోదు కాగా రోడ్డు ప్రమాదాల కేసులు 25 శాతం, రాబరీ కేసులు 23 శాతం నమోదు అయినట్లు అధికారులు తెలుపుతున్నారు. ఎస్‌సి,ఎస్‌టి కేసుల నమోదు పరిశీలిస్తే గణణీయంగా తగ్గియాయి. ఈ ఏడాది 10.5 శాతం కేసులు నమోదు అయ్యాయి. వరకట్నం మరణాలకు సంబంధించి ఒక కేసు కూడా ఈ ఏడాది నమోదు కాలేదు. ఈ ఏడాది ట్రాఫిక్ ఉల్లంఘన కేసులు 34,780 నమోదు కాగా వారి నుంచి చలానాల రూపంలో రూ.1,80,43,100లు వసూళ్లు చేశారు. 6334 కేసులు డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం విశేషం.

రాళ్లపాడు ప్రాజెక్టు నిర్వహణలో వైసిపి నిర్లక్ష్యం

ప్రజాశక్తి-కందుకూరు :ఎన్‌డిఎ కూటమి ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆరు నెలల పాలన భేష్ అని మాజీ ఎంఎల్‌ఎ డాక్టర్ దివి శివరాం పేర్కొన్నారు. సోమవారం శివరాం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాళ్లపాడు ప్రాజెక్టు ఆయకట్టు రైతులు ఇబ్బంది పడటానికి గల కారణం వైసిపి ప్రభుత్వ నిర్లక్షమేనన్నారు. ఏఒక్కరోజు కూడా రాళ్లపాడు ప్రాజెక్టు గేట్లకు గ్రీసు పూసిన దాఖలాలు లేవన్నారు. రాళ్లపాడు ప్రాజెక్టు ద్వారా ఆయకట్టు రైతులకు సాగు , తాగునీరు అందించాలని మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు, కలెక్టర్ ఆనంద్ చేసిన కషి అభినందనీయమన్నారు. రామాయపట్నం వద్ద ఏర్పాటయ్యే బిపిసిఎల్ కంపెనీ, పోర్టు ద్వారా నిరుద్యోగ యువతకు మేలు జరిగేవిధంగా ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు చొరవ తీసుకోవాలని శివరాం కోరారు. నెల్లూరు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, మాజీ ఎంపిపి పొడపాటి శ్రీనివాసరావు, మోపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు తోకల వెంకటేశ్వర్లు, రావూరి రామకోటయ్య ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - నెల్లూరు

నగరంలోని క్యాంపు కార్యాల యంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సరం -2025 క్యాలెండర్లను దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

రామాయపట్నం వద్దే బిపిసిఎల్..

ప్రజాశక్తి-కందుకూరు

ప్రతిపాదిత బిపిసిఎల్ చమురుశుద్ధి కర్మాగారం రామాయపట్నం ఓడరేవు పరిసరాలలో ఏర్పాటు చేసేందుకు దాదాపు నిర్ధారణ అయినట్లు తెలుస్తోంది. సోమవారం సిఎం చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐటిబి) సమావేశంలో తొమ్మిది పరిశ్రమల ఏర్పాటుకు అంగీకారం తెలిపారు. ఆమోదించిన తొమ్మిది పరిశ్రమల్లో బిపిసిఎల్ ఒకటి .దాన్ని రామాయపట్నం వద్ద ఏర్పాటు చేయనున్నట్లు మండలి సమావేశం అజెండాలో పేర్కొన్నారు. 6వేల ఎకరాల విస్తీర్ణంలో రూ. 96,862 వేల కోట్ల రూపాయల వ్యయంతో ఈ కర్మాగారాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టు వల్ల 2400 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు లభిస్తాయి. ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చే 20 ఏళ్లలో 88747 వేల కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందని మండలి సమావేశం అంచనా వేసింది.

హోంమంత్రి పదవికి అమిత్‌షా రాజీనామా చేయాలి


కోవూరులో


కావలిలో


జలదంకిలో


ఉదయగిరిలో

ప్రజాశక్తి-కోవూరు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించిన కేంద్ర హెూం శాఖ మంత్రి తన పదవికి రాజీనామా చేయాలని వామపక్షాలు డిమాండ్ చేశాయి. అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ స్థానిక కోవూరు బజార్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ పై అమిత్ షా చేసిన అహంకార పూరిత, అవమానకరంగా చేసి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. 75 ఏళ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలో రాజ్యాంగ నిర్మాతను అవమానిం చేలా వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. దేశానికి మనువాద మతోన్మాద భావజాలం గా మారిందన్నారు. దీనికి వ్యతిరేకంగా ప్రజల్లో తీసుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. దాడులు, అవమానాలు జరుగుతున్న ఏమాత్రము మాట్లాడని ప్రధాని మోడీ అమిషాను వెనకేసుకు రావడం దుర్మార్గమన్నారు. ఈ తరహా ధోరణలు, పెత్తందారి పోకడలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. వెంటనే కేంద్ర హెూం శాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలని వామపక్షాల డిమాండ్ చేశాయి. అనంతరం స్థానిక బజార్ సెంటర్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్ర హానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యు లు గండవరపు శేషయ్య, సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు నంది పోగు రమణయ్య, మండల కార్యదర్శి గండవరపు బుజ్జయ్య, విజయ్ కుమార్, కామేశ్వరరావు, విజయ్ కుమార్, పెద్దబ్బయ్య, అప్రోజ్, చాన్ బాషా, వవ్వేటి మల్లికార్జునరెడ్డి, యు.వి. రమ ణయ్య, హరి, మారుబోయిన సుబ్బరావు, కాలేషా, మోహన్, సురేష్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి: డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను పార్లమెంటు సాక్షిగా కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్‌షా అవమానకరంగా మాట్లాడడం చాలా దుర్మార్గమని తక్షణం హెూం మంత్రిని తొలగించాలని తహశీల్దార్ ఆఫీస్ వద్ద జరిగిన ధర్నాలో కేంద్ర ప్రభుత్వాన్ని సిపిఎం, సిపిఐ ల నాయకులు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు తాళ్లూరు మాలాద్రి, సిపిఐ నాయకులు డి దుర్గాబాబు, సిపిఎం నాయకులు రావి మాల్యాద్రి ,ఎం ఆంథోని బాబు, బత్తుల నరసింహ, దళిత సంఘం కార్యకర్తలు బి శ్రీనివాసులు, చైతన్య, వై మాతయ్య, ఓ శాంసన్, సిహెచ్ వివేక తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి: భారత రాజ్యాంగ నిర్మాత మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వాక్యాలపై సిపిఎం గా నిరసన చేస్తున్నట్లు సిపిఎం మండల కమిటీ సభ్యులు కాకు వెంకటయ్య పేర్కొన్నారు. సోమవారం స్థానిక పట్టణంలో మసీదు కాంప్లెక్స్ వద్ద రాజ్యాంగ నిర్మాత పై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఆందోళన కార్యక్రమం చేపట్టి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్లమెంటు సాక్షిగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత పై చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటన్నారు. ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని పార్లమెంట్ సాక్షిగా క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని సిపిఎం గా డిమాండ్ చేస్తున్నామన్నారు.కార్యక్రమంలో ఎంపీటీసీ కాకు విజయ, సిపిఎం పట్టణ వివిధ రకాల కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి::భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించిన కేంద్ర హెూం శాఖ మంత్రి తన పదవికి రాజీనామా చేయాలని వామపక్షాలు డిమాండ్ చేశాయి. అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ స్థానిక కోవూరు బజార్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, సిపిఐ కార్యదర్శి నాగరాజు, సిపిఐఎంఎల్ లక్ష్మీరెడ్డి,కరవది భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్ పరిశీలన


మర్రిపాడులో


ఉదయగిరిలో

ప్రజాశక్తి -ఉదయగిరి:మండల స్థాయి సైన్స్ ఫెయిర్‌ను మండల విద్యాశాఖ అధికారి 2 తోట శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉదయగిరి జరుగుతున్న మండల స్థాయి సైన్స్ ఫెయిర్ ను పరిశీలించి అన్నీ ఉన్నత పాఠశాలల విద్యార్థులను ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులలో దాగి ఉన్న అంతర్గత సామర్థ్యాలను వెలికి తీసేందుకు ఉపాధ్యాయుల మార్గదర్శంతో విద్యార్థులకు చాలా ఉపయోగపడతాయని తెలిపారు. ఈ సైన్స్ ఫేర్ లో వ్యక్తిగత విభాగంలో జిల్లా ఉన్నత పాఠశాల గడ్డం వారి పల్లి కి చెందిన పదవ తరగతి విద్యార్థి ఎన్ రంగసాయి, సమూహ విభాగంలో కూడా జిల్లా ఉన్నత పాఠశాల గడ్డం వారి పల్లికి చెందిన జి బాలచంద్ర, బి చమన్ చౌదరి, ఉపాధ్యాయ భాగంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉదయగిరికి చెందిన 10 వ తరగతి విద్యార్థిని ఎస్ కే జి జువేరియా ప్రథమ బహుమతులు సాధించి జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ కు ఎంపిక కాబడ్డారని తెలిపారు.

1ప్రజాశక్తి-మర్రిపాడు:మండల స్థాయి సైన్స్ ఫెయిర్ ను భారత విదేశీ మంత్రిత్వ శాఖ డిప్యూటీ సెక్రటరీ ఐ.ఎఫ్.ఎస్ ఆఫీసర్ బుడుగు శ్రీనివాసులు సందర్శించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సైన్స్ వల్లనే నేడు మానవ జీవితం సుఖమయం అయిందనీ, విద్యార్థులు విజ్ఞాన శాస్త్రం పై మరింత మక్కువ ఏర్పరచుకొని రాబోయే రోజుల్లో గొప్ప శాస్త్రవేత్తలుగా రాణించి దేశానికిసేవచే యాలన్నారు.విద్యార్థులకు మంచి మోటివేషన్ ఇవ్వడం వలన వారు సరైన లక్ష్యాన్ని ఏర్పరచుకుంటారని తెలిపారు. అందులో భాగంగా తాను సమయం దొరికినప్పుడల్లా పాఠశా లలను సందర్శించి విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తున్నా నన్నారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు వారిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మలత, జిల్లా పరీక్షల విభాగం సెక్రటరీ రామ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి-2 ధనలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లాకు చేరుకున్న యుటిఎఫ్ ప్రచార జాత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 2025 జనవరి 5,6,7,8 తేదీలలో యుటిఎఫ్ రాష్ట్ర స్వర్ణోత్సవ మహాసభలను నిర్వహించబోతుందని ఈ స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయు టలో భాగంగా రాష్ట్రంలోని అన్ని మండలాలు, అన్ని గ్రామాలలో ఉపాధ్యాయులను చైతన్యవంతులు చేయడానికి యుటిఎఫ్ ప్రచార జాతను ప్రారంభించింది. సోమవారం ఆత్మకూరు పట్టణాన్ని చేరుకుంది. ఆత్మకూరు పట్టణాన్ని చేరుకున్న యుటిఎఫ్ స్వర్ణోత్సవ రాష్ట్ర ప్రచార జాతకు ఆత్మకూరు డివిజన్ ఉపాధ్యాయులు మినీ బైపాస్ వద్ద శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహం వద్ద ఘన స్వాగతం పలికారు. అక్కడనుండి మున్సిపల్ బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చలపతిశర్మ, వివి శేషులు యుటిఎఫ్ స్థాపించినప్పటి నుండి ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తూ ఉపాధ్యాయుల అభిమానాన్ని చూడకుని లక్షకు పైబడి సభ్యత్వాన్ని కలిగి ఉండి ప్రజాదరణ పొందినదని పేర్కొన్నారు. త్మకూరు డివిజన్ లో మొట్టమొదట సభ్యత్వం పొందిన టువంటి సుధాకర్, శ్రీరాములు, ప్రసాద్, యుటిఎఫ్ పతాకావిష్కరణ గావించారు. అనంతరం లక్కు ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయ హక్కులను బాధ్యతలను వివరించారు. ఉపాధ్యాయులు తమ సమస్యలను పరిష్కరించుకొనుటకు చైతన్యవంతులు కావాలని తెలియ జేశారు. అనంతరం యుటిఎఫ్ రాష్ట్ర స్వర్ణోత్సవ జాత కొనసాగిం చబడింది. అనంతరం జాత బయలుదేరి నెల్లూరు పాలెం లో వీడ్కోలు పలకడమైనదని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం,గంగాధర్, శివ ప్రసాద్, పలువురు పాల్గొన్నారు.


ఆత్మకూరులో

ప్రజాశక్తి-కావలి.:ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) ఆవిర్భావం జరిగి 50 సంవత్సరాలు నిండిన సందర్భంగా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భావ ప్రదేశమైన కాకినాడలో జనవరి 5, 6, 7, 8వతేదీలలో జరగబోయే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవాలు విజయవంతం చేయాలి.కళాకారులతో ఏర్పాటు చేసిన కళా జాతాకు సోమవారం ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్-కావలి డివిజన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కావలి పట్టణంలోని ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ జరిగిన కార్యక్రమంలో యూటిఎఫ్ కార్యదర్శి బెల్లంకొండమాధవరావు అధ్యక్షతన జరిగిన ప్రచారజాత కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నవ కోటేశ్వరరావు మాట్లాడారు. కావలి డివిజన్ లోని ఉపాధ్యాయులకు రాష్ట్ర స్వర్ణోత్సవాలకు స్వాగతం పలుకుతూ రాష్ట్రంలోని ఉపాధ్యాయులందరు కలసి కట్టుగా ఉండాలన్నారు. దీంతో పోరాటాల ద్వారా జి.ఓ. నెంబర్ 117 ను వెంటనే రద్దు చేసి ప్రభుత్వ విద్యా వ్యవస్థను కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యురాలు బి. శ్రీదేవి, జిల్లా గౌరవ అధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శిలు ఐ హెచ్ ఎల్ ప్రసాద్, ఎన్. నాగిరెడ్డి, గాదిరెడ్డి మురళి కృష్ణ, పాశం శ్రీనివాసులు, ఇతర ఉపాధ్యా యులు పాల్గొన్నారు.


కావలిలో

పొగాకు రైతులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వెంకట్రావుపల్లి రైతుల ఆధ్వర్యంలో పొగాకు పైన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా డిసిపల్లి పొగాకు బోర్డు సూపరింటెండెంట్ రాజశేఖర్ మాట్లా డుతూ 2024- 25కు గాను మన పొగాకు బోర్డు ఒక బ్యారెన్ కి 4275 కేజీలు పండిం చడానికి అనుమతించిందని తెలిపారు. ఎనిమిదిన్నర ఎకరాకు అనుమతించారు కార్యక్రమంలో మూలి వెంగయ్య, కౌలురైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మి పతి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లక్కు ప్రసాద్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అధికారి


పెన్నలో గుర్తుతెలియని మృతదేహం

ప్రజాశక్తి-కోవూరు: మండలం జమ్మిపాలెం పంచాయతీ పరిధిలోని పెన్నానది పరి వాహక ప్రాంతంలో సోమవారం సాయంత్రం గుర్తు తెలియని మహిళ మృతదేహం కొట్టుకువచ్చింది. మృతదేహాన్ని గమనించిన పశువుల కాపర్లు విఆర్ఓ హరికృష్ణకు సమాచారం ఇచ్చారు. వెంటనే ఆయన పోలీస్ వారికి సమాచారం అందించారు. ఈ మేరకు సంఘటనా స్థలాన్ని కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ పరిశీలించారు. సుమారు 40 సంవత్సరాలు వయస్సు ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మృతదేహంపై ఎవరికైనా సమాచారం కావాలంటే కోవూరు పోలీసెస్టేషన్లో సంప్రదించాలన్నారు.


జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

ఎంపి వేమిరెడ్డికి ఆహ్వానం

ప్రజాశక్తి-వరికుంటపాడు:ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని టిడిపి నాయకులు గొడు గులూరి మాలకొండ రాయుడు, మారినేని రామకృష్ణ, నవీన్ సోమవారం నెల్లూరులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మంగళ, బుధ వారాలలో దుత్తలూరు మండలం శ్రీ నరవాడ వెంగమాంబ అమ్మవారి మాల ధారణ స్వాముల ఇరుముడి కార్యక్ర మానికి హాజరుకావాలని కోరారు. అనంతరం వెంగమాంబ అమ్మ వారి జ్ఞాపికను ఆయనకు అందజేశారు



సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-కావలి.:సిపిఎం రాష్ట్ర మహాసభల జయప్రదానికి కావలి పట్టణంలో నాలుగు రోజులనుండి ఇంటింటికి వెళ్లి,మహాసభలు జయప్రదం చేసేందుకు ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ పట్టణంలో సిపిఎం కార్యకర్తలు ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహి స్తున్నారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, నాయకులు వై.కె.మోహన్, బి.కృష్ణయ్య, జి.మధుసూదన్ రావు, ఎస్కె అమీర్‌బాషా, సిఐటియు నాయకులు వి బాబురావు, పి.తిరుపాలు పాల్గొన్నారు.

జాతరకు ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి-కావలి: కావలి ఎంఎల్ఏ దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు అల్లూరులో జరగనున్న పోలేరమ్మ జాతరకు మంగళవారం 07.01.24 తేదీన ప్రత్యేక బస్సులు నడుపు తున్నట్లు కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీని వాసులు ఒక ప్రకటనలో తెలిపారు. అల్లూరు పోలేరమ్మ జాతర భక్తులు ఈ అవకాశాన్ని వినియో గించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-వింజమూరు:జనవరి 5నుంచి 8వ తేదీ వరకు కాకినాడలో జరగ నున్న యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి శేషు చలపతి శర్మ కోరారు. స్వర్ణోత్సవ ప్రచార జాత బృందం వింజమూరులోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కాకినాడలో జరగనున్న యుటి ఎఫ్ స్వర్ణోత్స వాల్లో భాగంగా రాష్ట్రంలోని విద్యా విధానాలపైన రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిని పాఠశాలల పైన తీసుకుంటున్న నిర్ణయాలు విద్యా విధానాన్ని నిర్వీర్యం చేస్తున్నాయన్నారు.

రైతులు సహకరించాలి

ప్రజాశక్తి-కోవూరు:సహకార వ్యవసాయ సంఘంలో సభ్యులుగా ఉన్న రైతులందరూ తప్పనిసరిగా ఈకేవైసీ నమోదు చేసుకోవాల్సి ఉందని, ఇందుకు గ్రామ సచి వాలయ సిబ్బందికి సహకరించాలని సొసైటీ పర్సన్ ఇన్‌చార్జి సుబ్రహ్మణ్యం అన్నారు. కోవూరులోని శాంతినగర్లో ఉన్న సొసైటీ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ గ్రామ వార్డు సచి వాలయంలోని ఉద్యోగులు ఈకేవైసీ కార్యక్రమాన్ని చేపడుతున్నారని, దీనికి రైతులు పూర్తిస్థాయిలో స హకరించాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ సీఈఓ కె. గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.



యువకవికి సత్కారం

ప్రజాశక్తి-కోవూరు:మండలంలోని చినపడుగుపాడుకు చెందిన యువకవి కోటపూరి ప్రేమ్ సాగర్ కు విజయవాడలో జరిగిన ఆరవ ప్రపంచ తెలుగు రచయితల మహాసభల్లో నిర్వహించిన యువ కలాల సమ్మేళనంలో నిర్వాహకులు ఆత్మీయ సత్కారం చేశారు. రెండవ రోజు జరిగిన యువకలాల సమ్మేళనంలో ప్రకృతిని ప్రేమిద్దాం స్పృహ కలిగి జీవిద్దాంఅనే శీర్షికతో ఆయన చదివిన కవిత ఆహుతులను విశేషంగా అలరించింది. అభివృద్ధి పేరుతో జరుగుతున్న పర్యావరణ విధ్వంసాన్ని, ప్రకృతిని నాశనం చేస్తే భవిష్యత్తులో జరగబోయే దుష్పరిణామాలని ఈ కవితలో ఆయన ఎంతో చక్కగా వివరించారు. దాంతో నిర్వాహకులు ఆయనను అభినందిస్తూ ఆత్మీయ సత్కారం నిర్వహించి, పర్యావరణ కవి పురస్కారం తో పాటుగా ప్రశంసా పత్రం అందించారు.

స్మార్ట్ మీటర్ల సర్వే వేగవంతం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట:మండల పరిధిలోని అనుమసముద్రంపేట గ్రామంలో స్మార్ట్ మీటర్ల సర్వే ఇంటింటా జరుగుతుందని, ఏపీఎస్పీడీసీఎల్ డిఇ, అదాని సంస్థ సూపర్‌వైజర్ షేక్ ఖాజావలి తెలిపారు. ఈ సందర్భంగా డిఇ మాట్లాడు తూ..పాత మీటర్లకు బదులు కొత్తగా స్మార్ట్ మీటర్ల ను అదాని సంస్థ వారు బిగించడం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. రీడింగ్, కరెంట్ బిల్లు చెల్లింపులు గతంలో లాగానే ఉంటుందని తెలియజేశారు. కరెంట్ బిల్లు ఎంత వచ్చిందోనని సెల్లుకు మెసేజ్ వస్తుందని తెలిపారు. సంబంధిత విద్యుత్ అధికారులు రీడింగ్ కూడా తీస్తారని తెలియజేశారు.



రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-ఉదయగిరి:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ ఎ. సుభద్ర తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆమె మాట్లాడుతూ మండలంలో 17 పంచాయతీలలో ఇప్పటికే 14 పంచాయతీలలో గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించి వివిధ రకాల సమస్యలపై 253 అర్జీలను ప్రజల నుండి స్వీకరించడం జరిగిందన్నారు. ఎక్కువమంది భూమి కొలతలు అర్జీలను ఇచ్చి ఉన్నారని మరికొన్ని భూమి మరొక పేరుపై మారినట్టు అర్జీలను అందజేశారని వాటిపై డివిజనల్ అధికారి జిల్లా అధికారులకు తెలియపరచి సమస్యలను త్వరితి గతిన పూర్తి చేస్తామన్నారు. రెవెన్యూ సదస్సులో ఇచ్చిన అర్జీలకు రసీదులు ఇవ్వలేదంటూ మరికొందరికి సెల్ లకు మెసేజ్ రావడం లేదని ఆందోళన చెందుతున్నారని తెలిపారు. అర్జీదారి ఎటువంటి ఇబ్బందులు ఉండవని రెవెన్యూ సదస్సులో ఇచ్చిన ప్రతి అర్జీని పరిష్కరిస్తామని సంబంధిత అధికారులకు తెలియపరిచి సంబంధించిన జీఓ ప్రకారం సమస్యలను పరిష్కారం చేస్తామన్నారు. అనంతరం సోమవారం ప్రజల విజ్ఞప్తి దినోత్సవం పలురకాల సమస్యలపై అర్జీలు ఇచ్చారని వాటి సమస్యల తక్షణ పరిష్కారం కు సంబంధించిన అధికారులను పరిష్కరించాలని ఆదేశించామన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

లైఫ్ సర్టిఫికెట్లు తప్పనిసరి

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్:ప్రభుత్వం ద్వారా పింఛన్ తీసుకునే పెన్షనుదారులు తప్పనిసరిగా లైఫ్ సర్టిఫికెట్లను ఫిబ్రవరి 28 తేదీలోగా అందించేలా తగు చొరవ తీసుకోవాలని డివిజనల్ అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ ఎస్.వి.రవి కుమార్ తెలిపారు. ఆత్మకూరు లోని డివిజన్ సబ్ ట్రెజరీ కార్యాలయంలో సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ జనవరి 1వ తేదీ నుంచి ఫిబ్రవరి 28 వరకు పింఛన్ దారులకు ఈ అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఆ విధంగా లైఫ్ సర్టిఫికెట్లు అందజేస్తే వారికి పెన్షన్ ఆగకుండా కొనసాగు తుందన్నారు. సర్టిఫికెట్ ఇవ్వకపోతే పింఛన్ ఆగిపోతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పింఛన్ దారులు అందరూ సకాలంలో లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలని తెలియజేశారు.

విశ్వాసానికి పాత్రులు ముస్లిములు

ప్రజాశక్తి-కావలి:విశ్వాసానికి పాత్రులు ముస్లిములని, తాను ఎమ్మెల్యేగా గెలవడానికి వారు చేసిన కృషి ఎనలేనిదని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి కావలి రూరల్ మండలం ఆనేమడుగు గ్రామంలో నాగూర్ మీరా స్వాముల వారి గంధమహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దర్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. ఆనేమడుగు గ్రామానికి విచ్చేసిన ఆయనకు దర్గా కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు నిర్వహిస్తున్న ఈ పండుగలో అన్ని వర్గాలవారు పాల్గొని మీరాస్వాముల వారిని దర్శించి ఆశీర్వాదం తీసుకోవడం ఆనవాయితీగా జరుగుతుందన్నారు. తన రాజకీయ జీవితానికి నాంది పలికింది ముస్లిములని తెలిపారు. గత సంవత్సరం ఇదే సమయంలో ఈ దర్గాకు వచ్చి మీ ఇంటి బిడ్డగా మీరు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుకున్నానని, మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించి ఎమ్మెల్యేగా చేశారన్నారు. మీ ఇంటి బిడ్డగా మీ గ్రామాన్ని, నియోజకవర్గాన్ని కాపాడుకోవడానికి, ఏ సమస్య వచ్చిన అంతగా నిలబడటానికి ఎప్పుడూ సిద్ధమని తెలిపారు. గ్రామంలోని ప్రతి కాలనీలో సి.సి. రోడ్లు సంవత్సరంలోపు నిర్మిస్తానని తెలిపారు.


మాట్లాడుతున్న ఎంఎల్ఏ కృష్ణారెడ్డి

న్యాయం చేయండి సారూ..

ప్రజాశక్తి-కావలి:మా అమ్మమ్మ ఇచ్చిన 10అంకణాల స్థలాన్ని సయ్యద్ కాలేష అనే అత ను ఆక్రమించుకొని మీకు దిక్కున్న చోట చెప్పుకోండి! అంటూ బెదిరిస్తున్నారని రెవెన్యూ అధికారులకు తెలిపినా న్యాయం చేయలేదని వెంగళరావు నగర్ కు చెందిన ఒంటరి మహిళ సయ్యద్ నూర్జహాన్,బాధ్యలు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్‌లో సోమవారం వారు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మా అమ్మమ్మ 1995 లో చనిపోతూ మా అమ్మ మస్తాన్‌బీ కు10అంకణాలు సయ్యద్ కాలేష అనే అతనుకు 26 అంకణాలు రాసిఇచ్చిందని, ఇప్పుడు అతను మా స్థలం కూడా ఆక్రమించుకొని మీకు స్థలం ఇవ్వను దిక్కున్న వారికి చెప్పుకోండి! అంటూ నాకు వైసిపీ నాయకుల అండదండలు ఉన్నా యని బెదిరిస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మాకు న్యాయం బద్ధంగా రావాల్సిన పది అంకణాల స్థలాన్ని ఇప్పించి మాకు ఆదరణ కల్పించాలని కోరారు.

చిన్నారులకు అభినందన

ప్రజాశక్తి-కావలి: కృష్ణా జిల్లా, మువ్వ మండలం, కూచిపూడి గ్రామంలో హెరిటేజ్ ఆర్ట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఆదివారం 2000 మంది కూచిపూడి కళాకారులతో మహా బృంద నాట్యం జరిగింది. ఈ నృత్య ప్రదర్శనలో పాల్గొని నత్య ప్రదర్శన చేసి కావలికి చేరుకున్న పట్టణానికి చెందిన సంయుక్త కళ నిలయం నాట్య గురువు గంగపట్నం లిఖిత, ఆమె శిష్యులు 11 మంది చిన్నారులను సోమవారం కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తన కార్యాలయంలో సర్టిఫికెట్ జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి పట్టణానికి చెందిన సంయుక్త నత్య కళా నిలయం చిన్నారులు కూచిపూడి గ్రామంలో నిర్వహించిన మహాబృంద నాట్యంలో పాల్గొని నత్య ప్రదర్శన ఇవ్వటం కావలికే గర్వకారణం అని తెలిపారు.ఈ సందర్భంగా చిన్నారులను అభినందిస్తూ ఉన్నారని తెలిపారు.

డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-మర్రిపాడు:స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అసోసియేషన్ ఆఫ్ సెక్రటేరియట్ ఇంజినీర్స్ టీమ్ ఉద్యోగుల నూతన సంవత్సర డైరీలను ఎంపీడీఓ నాగేశ్వర ప్రసాద్, పంచాయతీ రాజ్ ఏఈ శ్రీవాస్ లు ఆవిష్కరించారు.మండల అసోసియేషన్ ఆఫ్ సెక్రటేరియట్ ఇంజినీర్స్ టీమ్ నూతన డైరీ ఆవిష్కరణ చేశారు. అనంతరం సచివాలయం ఉద్యోగులకు డైరీ లు అందజేశారు. రాబోవు 2025 సంవత్సరంలో ప్రజలతోమమేకమై ముందుకు సాగాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్ సిబ్బందికి ఎంపీడీఓ సూచించారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కృష్ణ, హెచ్ సింగ్ ఏఈ రవి కుమార్, కె వెంకటేష్, నీలోఫర్, శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

జీవితకాల సభ్యత్వం అందజేత


ప్రజాశక్తి-మర్రిపాడు:తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు కుటుంబాలకు బీమా, పిల్లల చదువులు, ఆర్థిక సాయం, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాల వంటి ప్రయోజనాలు అందిస్తుందని నాయకులు తెలిపారు.మండలంలో ఎక్కువ శాతం నాయకులు టీడీపీ జీవితకాల సభ్యత్వం తీసుకున్నారు.నెల్లూరులోని ఆత్మకూరు క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో సభ్యత్వం తీసుకున్నారు. టీడీపీ ప్రభుత్వం ప్రజాసంక్షేమం కోసం ఆహర్నిశలు కృషి చేస్తూ యువతకు విద్య, ఉద్యోగ అవకాశాలకు అధికప్రాధాన్యత నిచ్చిందన్నారు. వారి వెంట టీడీపీ సీనియర్ నాయకులు తాల్లూరి గిరినాయుడు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బ్రహ్మానంద రెడ్డి పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట:యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి ముందస్తు పుట్టినరోజు వేడుకలలో భాగంగా మండలంలోని కుడితిపాలెం గ్రామంలో టిడిపి నాయకులు బెజవాడ సుధాకర్ రెడ్డి, అప్పాని రమణయ్య ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యువకులు పెద్ద ఎత్తున రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా అప్పాని రమణయ్య మాట్లాడుతూ యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి జన్మదిన వేడుకలు ముందుగా కుడితిపాలెం గ్రామంలో జరగడం సంతోషంగా ఉందన్నారు. కరోనా కష్టకాలంలో ఎంతోమందికి పునర్జన్మ ప్రసాదించిన మహోన్నత వ్యక్తి కళ్యాణ్ రెడ్డి అని కొనియాడారు. మండలాన్ని అభివృద్ధి పథంలో ఉంచేందుకు కళ్యాణ్ రెడ్డి కృషి ఎనలేనిదన్నారు. కార్యక్రమంలో శివకుమార్, సురేంద్ర, శ్రీకాంత్, ప్రసాద్ రెడ్డి, ఇబ్రహీం, షేక్ ముజీర్, తదితరులు పాల్గొన్నారు.

2025 క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు:జెవివి నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో "పర్యావరణ పరిరక్షణ ప్రచార ప్రత్యేక క్యాలెండర్ "డిసెంబర్ 30వ తేదీన డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. విద్య వైద్య ఆరోగ్య ఉద్యోగ సంస్థల్లో ప్రజల్లో అవగాహన విస్తరణ ప్రచారం చేయడం జరుగుతుంది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉదయభాస్కర్, కృష్ణారెడ్డి, జెవివి గౌరవ అధ్యక్షులు ఎం.వి. చలపతి, సీనియర్ నాయకులు సి.హెచ్. భాస్కర్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్, విద్యాధర్, మోహన్ రెడ్డి, అడ్వకేట్ అంకయ్య, కృష్ణారావు, కరీముల్ల, దాస్ పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

యువత జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి-విడవలూరు :మండల పరిధిలోని ప్రజలకు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎస్ఐ పి నరేష్ ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ న్యూ ఇయర్ కు యువత జాగ్రత్తగా ఉండాలనియువతకు కీలక సూచనలు తెలియజేశారు. నూతన సంవత్సరం రాబోతున్న సందర్భంగా యువత జాగ్రత్తలు పాటించాలి అతి ఉత్సాహంతోరోడ్డులపై కేక్ లు కట్ చేయడం బహిరంగ ప్రదేశాల్లో స్పీకర్ లు పెట్టడం మద్యం తాగి బైకులు నడిపినా ఇతరులకు అసౌకర్యం కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు.యువత పోలీస్ సూచనలు సలహాలు తప్పనిసరిగా పాటించాలి అని తెలియజేశారు.



ప్రజాశక్తి-ఎఎస్‌పేట:మండల నాయకులకు, ప్రజలకు, యువకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ...యువకులకు పలు సూచనలు చేయడం జరిగింది. అందులో నూతన సంవత్సర వేడుకల పేరుతో బైకులు, రైడింగులు చేస్తే చర్యలు తప్పవని, మద్యం తాగి బైకులు నడిపిన ఇతరులకు అసౌకర్యం కలిగించిన కఠిన చర్యలు తీసుకుంటామని, నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలియ జేశారు.


ఆత్మకూరు సిఐ, ఎస్ఐ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :నూతన సంవత్సరం సందర్భంగా యువత హద్దుమీరి ప్రవరిస్తే వారిపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆత్మకూరు సీఐ గంగాధర్ హెచ్చరించారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో వారు మీడియాతో మాట్లాడుతూ నూతన సంవత్సరం రాబోతున్న సందర్భంగా యువత జాగ్రత్తలు పాటిం చాలని సూచించారు. రోడ్ల మీద కేక్ లు కట్ చేయడం, బహిరంగ ప్రదేశాల్లో స్పీకర్లు పెట్టడం చేయకూడదన్నారు. మద్యం తాగి బైక్ లు నడిపినా, ఇతరులకు అసౌకర్యం కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో అరుపుకోవాలని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు. నూతన సంవత్సర వేడుకల పేరుతో బైకులు, కార్లు రైడింగ్ లాంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వేడుకల పేరుతో జాతీయ రహదారులపై హంగామాలు సష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, యువత పోలీసుల సూచనలు, సలహాలు తప్పనిసరిగా పాటించాలని ఆన్నారు. ప్రజలకు ముందుగా నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ఆయన వెంట ఎస్ఐ జిలానీ ఉన్నారు.

ప్రజాశక్తి-కోవూరు :కోవూరు సర్కిల్ పరిధిలోని కోవూరు, ఇందుకూరుపేట మండలాల్లోని ప్రజలు, యువత, నాయకులు జనవరి 1వ తేదీన నిర్వహించుకునే వేడుకలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సురక్షితంగా ప్రశాంతంగా జరుపు కోవాలని కోవూరు సిఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎవరూ కూడా ఈ వేడుకల సందర్భంగా తెలిసీ తెలియక చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడరాదని హెచ్చరిస్తున్నా మన్నారు. అదేవిధంగా జనవరి 1వ తేదీన మద్యం సేవించి వాహనాలు నడపడం, దీని వలన రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉంటుం దన్నారు. జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు.


కోవూరు సిఐ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: న్యూ ఇయర్ వేడుకలు జరుపుకునే యువత తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సిఐ శ్రీనివాసులు రెడ్డి అన్నారు.బుచ్చిరెడ్డిపాలెం పట్టణం పోలీస్ కార్యాలయంలో సిఐ శ్రీనివాసులు రెడ్డి సోమవారం విలేకరుల సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారంతా ఇళ్లలోనే కేకులు కట్ చేసుకుని వేడుకలను జరుపుకోవాలని తెలిపారు. వాహనాలను నడిపే సమయంలో ఎక్కువ శబ్దాలు రానివ్వకుండా, మితిమీరిన వేగంతో వెళ్లకుండా, ట్రిబుల్ డ్రైవింగ్ చేయకుండా యువత జాగ్రత్తలు పాటించాల న్నారు.బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై తగు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.సంక్రాంతి పండుగ సమయంలో మండలంలో కోడి పందేలు,పేకాట లాంటి శిబిరాలు ఏర్పాట్లు చేస్తే అటువంటి వారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.